# దగాఖోరు ప్లీడరు

ఐ. వి. రమణారావు, కాకినాడ.

సుందర రామయ్యపంతులు నివాసం విశాఖ పట్టణం. ఆట్టే అంత గొప్పవాడుకాడు. కాని ఏదో పిత్రార్జితము బాపతు 5 యకరముల భూమి వైజాగ్‌లో ఒకయిల్లు వున్నాయి. అతడు అవి యేజాగ్రత్తగా నిలబెట్టుకున్నాడు. అతనికొడుకు సుబ్బారావు భార్య శేషమ్మ. సుబ్బారావుకి 16 సం॥ వుంటాయి 5 దవ ఫారం చదువుచు న్నాడు యిలావుంది అతని సంసారము. శేషమ్మ తండ్రికి ఒకర్తె కూతురు ఆయన చాలాఆస్తి స్వార్జితముగా సంపాదించాడు మగపిల్లలు లేరు పాపము మున్నానే చనిపోయారు. ఆవిచారముచే సుందరామయ్య ఆమధ్యాహ్నము భోజనముచేసి అరుగుమీద కూర్చున్నాడు. అంతలో ఒకజట్కాబండి వచ్చి గుమ్మమునద్ద ఆగింది. లోపల నుండి ఎవరో దిగివచ్చి మై డియ్యర్ సుందరామయ్యగారు అని కరస్పర్శ చేసి అరుగుమీద కూర్చున్నాడు. సుందరామయ్య అయ్యా 'మీదివేవూరు' అని అడిగినాడు. మాది యీవూరే నండి నాపేరు శర్మ అంటారు. నేను ఈటవున్ లో కొంతకాలమునుండి న్యాయవాదిగా వున్నాను. మీతో కొంచెము సీక్రెట్ పనిమీద వచ్చినాను.

సు॥ ఓ! దానికేమి అభ్యంతరము రండిలోపలికి పోదాము అని యిద్దరు లోపలికిపో చావిడి లో చెరియొక కుర్చీమీద కూర్చున్నారు.

శ॥ పంతులు గారూ? మీమామగారి తాలూకు ఆస్తి అంతా యేమైయిందండీ.

సు॥ ఆయన వారిబంధువుల పిల్లవాడిని దత్తతచేసుకొన్నారని విన్నానండి.

శ॥ దత్తత కాలేదని విన్నానండి.

సు॥ అయితే మీయభిప్రాయ మేమంటారు.

శ॥ మీరు అలా వూరుకున్నారేమి ఆస్తిఅంతా ఆపిల్లవాని తాలూకువారు తీసుకుంటే మీ భార్యవుండగా ?

సు॥ మామగారు నాభార్యపేర పెళ్లి కాలమందే బ్యాంకిలో వేయిరూపాయలు వేసినారు. అందుచేత దానికే తృప్తిజెంది వూరుకున్నాను.

శ॥ ఎంత వెర్రివారండి మీరు. సిరి రానుండ మోకాలడ్డు వారుందురా ?

సు॥ ఎందుకండీ మాకు. యిప్పుడువున్నది జాగ్రత్తచేసుకుంటే చాలదూ. అయినా కాని నేను ఎప్పుడు కోర్టుకెక్కలేను. మాకిదే చాలు.

శ॥ మీకేమి భయములేదు ఆయనఆస్తి అంతా నేను మీరు కోర్టుకు రానక్కర లేకుండా రాబట్టెదను.

సు॥ కోర్టు ఎక్కిన తరువాత ఎన్నోభాదలు పడాలి అది కాకుండా ఇంతా బోల్డుసొమ్ము ఖర్చుపెట్టి దావాచేస్తే ఆదావా గెలుస్తుందో పోతుందో ఎవరు చెప్ప గలరు. కనుక మమ్ములను భాదించకండి.

శ॥ మీరు అలాగున అంటే నేనుఏమిచెప్పుతాను మీకు పైఖర్చులు అవసరము లేకుండా నేను పెట్టుబడి పెట్టి పనిచేస్తాను తరువాత

దావాగెల్చిన తరువాత మీరు నేను చూచుకో వచ్చును. మీకెందుకు ఈశ్రమ అంటారేమో! నాఅక్కగార్కి ఒకకూతురుంది వాళ్లు మాయింట్లోనే వున్నారు. ఆపిల్లపెండ్లి బాధ్యత నామీదనే వహించి యున్నది. అందుచేత మీఅబ్బాయికి నామేనకోడలిని ఇచ్చి వివాహం చేదామని సంకల్పించుకొని ఇట్లు శ్రద్ధవహించినాను,

సు॥ మాఅబ్బాయికి ఇంకా పెండ్లి చేయ దలచుకోలేదండి.

శ॥ మీరు అలా అనకండి బాగా ఆలోచించి రేపు చెప్పండి. మరి నేను వెళ్లివస్తా అనిచెప్పి శర్మగారు బండిఎక్కి వెళ్లిపోయినారు.

ఈమాటలన్ని తలుపుదగ్గర నుంచుని వింటూన్న శేషమ్మ అబ్బాయికి పెళ్ళిఅవుతుందని సంతోషముతో చటాలున తలుపు తెరచుకొని వచ్చింది.

సు॥ మనఅబ్బాయికి పెళ్ళిసంబధము వచ్చిందే!

శే॥ నేను అన్నియు వింటూనాన్నను.

సు॥ నీఅభిప్రాయమేమిటి

శే॥ అభిప్రాయమున కేమింది. శర్మగారు ఈ వూరిలో చాలా గొప్పవారని తెలివైన న్యాయవాదని మన యింటిప్రక్కనున్న ఆవిడి చెప్పింది.

సు॥ దెలివి అయినవాడే కావచ్చును. యీబాధలన్నీ ఎవడుపడతారు

శే॥ అవి అన్నియు ఆయనే చేస్తారు అన్నారుకారు. నాకు యీసంబంధము అన్నివిధముల నచ్చింది. మన అబ్బాయికి ఈ సంబంధమే చేయాలి.

సు॥ నీవెపుడు ఇంతే నామాటకి ఎదురుచెప్పడమే

శే॥ మాటలాడక లోపలికి వెళ్లిపోయింది.

సు॥ తలుపువేసి చాపిట్లోకూర్చుని, ఈయన ఏలాగు నన్ను ఒకదరికి చేర్చేలా గున్నాడు. పోనీ దావావద్దు, పెళ్లివద్దు అని అందామా అంటే యింట్లోపోరు పడలేకుండా వున్నను.

............................................

యిదిఏదో నాకొంపముని గేలాగుంది. దావా ఖర్చు ఎంతఅంటె చెప్పేడుకాడు. ఈపాటికి దావా దాఖలై యుంటుంది. అదిగో నాస్నేహితుడు రామారావు వస్తున్నాడు.

రా॥ ఏమోయి సుందరావు యేమిటి విశేషాలు.

సు॥ ఏమిలేవోయి.

రా॥ నీవు చెప్పకపోయినా నేను తెలిసికొన్నానులే.

సు॥ ఏమి తెలిసికొన్నావు అదిఏదో నాకుకూడా చెప్పు.

రా॥ నీవు మామామగారి దత్తత కుమారుని మీద దావాచేసావట.

సు॥ అవును దత్తత కాలేదుకదా ?

రా॥ అవకేమి. యిదిఅంతా నీవే ఆలోచించి నావా లేక ఎవరైన నిన్ను ప్రోత్సాహపరచినారా.

సు॥ యేమి అలాగు అడుగుచున్నావు.

రా॥ ఏమిలేదు. ఇది నీవు స్వయముగా చేసిన పనిగాదని తోచుచున్నది.

సు॥ అవును నిజమే. శర్మగారని యీవూరిలో గొప్ప న్యాయవాది యున్నాడు. ఆయన సలహామీద చేయుచున్నాను. అదికాకుండా ఆయన అప్పకూతుర్ని మాఅబ్బాయికి యిచ్చి వివాహము చేస్తానన్నారు.

రా॥ నుంచివాడే దొరికినాడు నీకు.

సు॥ ఏం అలా అంటున్నావు. యేమియిన సంగతి వుందా ఏమిటి.

రా॥ సరి సరి. శర్మఅంటే ఏమిటిఅనుకున్నావో.

56

నీకింకా ఏమి తెలియలేదు కాబోలు. ఈయన రాజమండ్రిలోవుండి అక్కడ పచ్చగావున్న కొంపలన్ని యీలాగే మాయజేసి వాళ్లకి చిప్ప కఱ్ఱ చేతికి ఇచ్చి చివరకు దెబ్బలుతినే స్థితిలో యీ విశాఖపట్టము వచ్చేడు.

సు॥ నేను అలాగు చేయుటకు నాకు యిష్టములేకుండినను నాభార్య ప్రోత్సాహముచే చేయవలసి వచ్చినది.

రా॥ ఇప్పుడైన మించిపోలేదు. దీనిని యేలాగైన తప్పించుకో.

సు॥ దీనిని యేమిటి ఇకనాజన్మలో ఎవరినీ నమ్మను. దీను వదిలేమార్గమేదైన వుంటే చెప్పు.

రా॥ అయితే విను. రేపుపొద్దున్న వెళ్లి, ఆయనతో నేను రాజీ మాట్లాడుకొనుచున్నా. దావా కితదాఖ్లి చేయించి ఫైలులోనుంచి తగ్గించమని చెప్పు.

సు॥ మంచి వుపాయముచెప్పినావురా! ఆపని రేపే చేస్తాను.

రా॥ నీడి నేలగైన వదుల్చుకో నేనువెడతాను.

ఆరోజు ఆదివారముఐవాడుతీరుబడిగాకూర్చున్నాడుశర్మ. అప్పుడు సుందర్రావు ప్రవేశించాడు

శ॥ ఓ, ఓపంతులువారు. ఈవాల యీలా దయచేసారు రండి కూర్చోండి.

సు॥ కూర్చొని. మీతో మాట్లాడదామని వచ్చినాను.

శ॥ ఓ! మీకష్టమువచ్చినన్ని సందేహాలు చెపుతాను.

సు॥ సందేహాలు యేమీలేవుకాని నేను రాజీ చేసుకొందామని వుంది కనుక దావా ఫైలులో నుండి తగ్గించండి.

శ॥ మీరు నాతోచెప్పకుండా రాజీ ఎవరుపడమన్నారు? ఆఖర్చులెవరిస్తారు? నా వద్దకువచ్చిన కేసులు యేమియు యింతవరకు రాజీపడలేదు. అలాగున రాజీ పడనీయను. నా అనుమతి లేనిదే మిమ్ములను ఎవరు రాజీపడమన్నారు.

సు॥ ఏదో తెలియక చేసినాను. కనుక దయవుంచి దావా కొట్టివేయించమని కోరుచున్నాను.

శ॥ అయితే మాఖర్చులు ఫీజు వగేరాలు ఇస్తే తగ్గించుతా.

సు॥ జమా ఖర్చు చెప్పండి.

శ॥ దావా ఫైలు అయినందుకు కోర్టుఖర్చులు. మాఫీజు సహా 600 రూ, మీమామగారు వ్రాసినట్టు వీలు సృష్టింప చేసినందుకు 400 లు అదేకాకుండా సాదర్లు ఎవరికిచ్చిన వయితేనేమి 1300 రూ. మొత్తము 2300 రూపాయలు అయాయి. కనుక ఇచ్చివేయండి.

సు॥ అంతసొమ్ము నన్ను అడగకుండా యేలాగు ఖర్చు పెట్టారండి.

శ॥ అయితే యిప్పుడు ఇస్తానంటారా, ఇవ్వనంటారా.

సు॥ అంత ఇచ్చుకోలేనండి, ఏదో క్షమించాలి నన్ను.

శ॥ అలాగు పనికిరాదు. మాపెట్టుబడిసొమ్ము అణాపైసలతో ఇచ్చేయండి.

లేనిమొడల మీరు వీలు ఫోర్జరీ చేయించినారని మీపైన క్రిమినలుగా ప్రొసీడ్ అవుతాను.

సు॥ నేను అనుకొన్నాంత అయింది. ఇంట్లో అమ్మండ చెప్పితే వినలేదు. ఇప్పుడు యీ రెండువేల మూడువందలు ఇవ్వకపోతే నామీద యిదివరకే కేసుకూడా పెట్టుతా నంటూన్నాడు. ఏమండి శర్మగారు. నాలుగై

దు నెలలో ఇస్తాను. ఇప్పుడు నాదగ్గర సొమ్ము లేదండి.

శ॥ సొమ్ము లేకపోతే ఎక్కడైన బదులుచేసి యివ్వండి.

సు॥ ఈకాలములో రెండువేలచిల్లర బదులు ఎవరిస్తారండీ? ఇచ్చినప్పటికీ రూపాయున్నర వడ్డీ

శ॥ అలాగైతే మీతాలుకు ఇల్లుభూములు నాపేర తనకావ్రాసి ఇవ్వండి. ఖర్చులు నేనే భరిస్తాను.

సు॥ మొత్తంమీద నీవేంయ్యా ప్లీడరివి. మూలగూర్చున్న వాడిని ముందరికిలాగినావన్ట్లు ఏదోనేను సంసారపక్షమున పోతుంటే నన్ను బయటకి లాగినావు. వేశ్యకైన కనికరముండి గాని మీకు లేదు.

శ॥ యీఅధిక ప్రసంగము మానకపోతే ఇక్కడగోల చేస్తున్నావని పోలీసు రిపోర్టుచేస్తాను. జాగ్రత్త.

సు॥ ఇంతపని చేసినవాడు యీకాస్తపని చేయలేడా ఇంక తప్పకు తనకావ్రాసి ఇవ్వవలసినదే. మామగారు ఇచ్చిన వేయి రూపాలు నాభార్యపేర బ్యాంకిలో వేసినాడు కనుక అవిఏనా నిల్వాయి లేకపోతే వాటిని కూడ తువరం చేసేవాడే. ఇంకా స్త్రీధనము వాడే రోజులు రాలేదు. శర్మగారు! స్టాంపు తెప్పించండి.

శ॥ ఏమండి గుమాస్తాగారు.

గు॥ అయ్యా వస్తూన్నానండి.

శ॥ ఈపంతులుగారిని తీసుకువెళ్లి నాపేర యీయన భూములు ఇల్లు స్టాంపుకొని స్వాధీనంతనకా దస్తావేజు వ్రాయించి రిజస్టరీ చేయించండీ.

గు॥ చిత్తం అలాగేనండి.

సు॥ బాబు శర్మగారు సెలవిప్పించండి. మామీదకొంచెం అభిమానము వుంచినారు కాబట్టి ఇంతేటితో వదలిపెట్టినారు. మీ మేలుమరచిపోను.

---

# భక్తను చేల్చ టాకీ విమర్శనము.

యం. వి. హెచ్. నరసింహమూర్తి.

నేటికాలంబున కాంధ్రులు రంగస్థలములందే గాక సినీమారంగంబులందుగూడ నటించుచున్నారు. సినీమారంగములందు నటించుటకిదియె ప్రథమతరుణముగాన వారి నటనా చాతుర్యముగురించి యంతగా విమర్శింప నవసరము లేనట్లుగా గోచరమగుచున్నది.

రథంబునకు నడుపువానిపై, రథంబును, రథికులును, అశ్వములు నాధారపడియుండి, చోదకుని యాజ్ఞచే రథ్యరథంబులు నడచుచుండును.

విద్యార్థులయందలి లోపంబులు పరులెన్నినపుడు, "నీకీపాఠము నేయుపాధ్యాయుడు చెప్పినాడని" యడుగుదురు.

ఒకపిల్లవాడు తప్పుమార్గమున సంచరించునెడల వానిని సరియైన మార్గమున బెట్టకుండుట తండ్రిలోపమని, పిల్లవానిని సరియగుమార్గమున బెట్టుమని యితరులు చెప్పుదురు.

ఆవిధముగానే టాకీలోని, పాత్రధారుల నటనాచాతుర్యము, టాకీ డైరెక్టరుగారిపై నాధార